రోడ్ల దుస్థితి చూడతరమా..!

- వర్షం పడితే రాకపోకలు బంద్
- అవస్థలు పడుతున్న గిరిజనులు


దుబ్బ తండాకు వెళ్లే రోడ్డు దుస్థితి


పెద్ద దేవిసింగ్ తండాలో బురదమయంగా మారిన రోడ్డు

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : చినుకుపడితే గ్రామీణ రోడ్లుచిత్తడిగా మారుతున్నాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వానొస్తే రోడ్డుపై నడిచే పరిస్థితి లేకుండా పోయింది. తండాలను జీపీలుగా మార్చిన ప్రభుత్వాలు వాటి అభివృద్ధిలో మాత్రం చొరవ చూపలేకపోతుంది. మట్టిరోడ్ల బదులు బీటీలుగా మార్చాల్సి ఉన్నా ఆ వైపు పట్టించుకోకపోవడంతో గ్రామీణులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తండాల నుంచి బయటకు వెళ్లాలంటే కాలినడకే శరణ్యం. వాహనాలు రోడ్లుపై నడిచే పరిస్థితి లేకుండా పోయింది.

మండలంలో..

మండలంలోని దుబ్బ తండా, పెద్ద దేవిసింగ్ తండా, పోచారం, కాటేపల్లి తండాలతో పాటు పలు తండాలకు మట్టి రోడ్డు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రతీ ఏటా వర్షాకాలం వచ్చిందంటే గిరిజనులు రోడ్లపై నడవాలంటే నరకయాతన పడాల్సిన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే వర్షం నీరు నిలవడంతో గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రోడ్లు సక్రమంగా లేక బడులకు వెళ్లలేకపోతున్నారు. బురదలో నడవడమే కష్టంగా మారిందని వాపోతున్నారు. ఆయా రోడ్లపై బైక్‌లు, ఆటోలు తదితర వాహనాలు వెళ్లడం నిలిపివేశారు. రోడ్లు బురదమయం కావడంతో రైతులు ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం, మందు సంచులు తెచ్చుకోవడానికి వాహనదారులు తండాలకు రావడానికి నిరాకరిస్తున్నారు. అలాగే ఏవైనా శుభకార్యాలకు సరుకులు తెచ్చుకోవాలన్న, బంధువులు రావాలన్న ఇబ్బందులు తప్పడంలేదని తండా వాసులంటున్నారు. తండాలకు బీటీ రోడ్లు వేసినా తమకు సౌకర్యంగా ఉంటుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రత్యేక అధికారులు స్పందించి అక్రమంగా నడుస్తున్న టిప్పర్లను నిలిపివేసి గుంతలు పడిన రోడ్లపై మొరం పోసేలా చర్యలు తీసుకోవాలని తండా వాసులు కోరుతున్నారు.

మురికిమయంగా అశోక్‌నగర్ –రైల్వేగేట్ రోడ్డు


పట్టణంలోని ఉమా జనార్దన్ ఆస్పత్రి వద్ద రోడ్డుపై నిలిచిన మురికినీరు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం కొత్తబస్టాండ్-అశోక్‌నగర్-వాసవి స్కూల్ రైల్వేగేట్ మీదుగా జిల్లా కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. కొత్త బస్టాండ్- రైల్వే గేట్ 80 ఫీట్ల రోడ్డు కాగా ఇరువైపుల కబ్జాలు కావడంతో 40 ఫీట్లు మిగిలింది. ఈ 40 ఫీట్ల రోడ్డులోనూ గుంతలతో నరకప్రాయంగా ఉంది. నక్షత్ర ఆస్పత్రి, చంద్రశేఖర్‌రెడ్డి ఆస్పత్రుల వద్ద రోడ్డు కబ్జాలు కావడంతో పాటు ఉన్న ఇరుకు రోడ్డుపై పార్కింగ్ ఉండడంతో ప్రతినిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. ఉమా జనార్ధన్ ఆస్పత్రి వద్ద మురికికాల్వలు మూసివేయడంతో నిత్యం రోడ్డుపై మురికినీరు నిలిచి పట్టణ ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న వారే లేకుండా పోయారు. అశోక్‌నగర్ రోడ్డు నలుగురు వార్డు కౌన్సిలర్ల పరిధిలోకి వస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదక వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది వెళ్లే ప్రధాన రోడ్డు కావడంతో మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

ఉత్సాహంగా బోనాలు..


బోనాల ఊరేగింపులో విద్యార్థులు

భిక్కనూరు : పట్టణంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులంతా సాంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వచ్చి బోనాల కార్యక్రమం నిర్వహించారు. అమ్మవార్ల వేషధారణలో అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ సంప్రదాయాలను మరిచిపోకుండా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మండల కేంద్రంలోనూ అధ్వానంగా..

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- జాడలేని ప్రత్యేకాధికారి


సదాశివనగర్‌లో అధ్వానంగా బీటీ రోడ్డు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : పేరుకు మండల కేంద్రమే కానీ గ్రామీణ రోడ్డుకన్నా అధ్వానంగా మారింది సదాశివనగర్ మండల కేంద్రంలోని బీటీ రోడ్డు. పది రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జాతీయ రహదారి నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు పూర్తిగా గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు కష్టాలు తప్పడం లేదు. పాదచారులు కూడా నడవలేకుండా పూర్తిగా బురదమయంగా తయారైంది. గ్రామ సమస్యలను పట్టించుకునే ప్రత్యేకాధికారి జాడ లేకుండా పోయాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కనీసం గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయనే ఆలోచన చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏనాడు కూడా గ్రామంలోకి వచ్చి గ్రామసభను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. గ్రామంలో ఇంత ఇబ్బందిగా ఉన్న దృష్టి సారించడం లేదని ఆవేదన చెందుతున్నారు.

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



కామారెడ్డి అర్బన్: ఉపాధ్యాయులకు పెద్దఎత్తున ప్రమోషన్లు కల్పించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కర్షక్ బీఎడ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సమాఖ్య నాయకులు యాదయ్య, రాములు, బషీర్ తదితరులు మాట్లాడారు. ప్రమోషన్లు కల్పించినట్టుగానే తమకు రావాల్సిన పీఆర్సీ, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు.

విధులలో అధికారి నిర్లక్ష్యం..



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతులు గంటల తరబడి ఎదురు చూస్తున్నారు. రైతు రుణమాఫీలో తప్పులను సరిచేసుకోవడానికి రుణమాఫీ వివరాలను తెలుసుకోవడానికి నిత్యం రైతులు రైతు వేదికల చుట్టూ తిరుగుతున్నారు. అయితే నస్రుల్లాబాద్ రైతు వేదిక వద్ద దాదాపు ఉదయం 11 గంటలు కావస్తున్నా కూడా ఏఈవో రాక, కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఫోన్ చేసినా సరైన సమాధానం ఇవ్వట్లేదన్నారు. ప్రతిరోజూ కూడా ఇలాగే జరుగుతుందని విస్తీర్ణ అధికారి కేవలం జిల్లాస్థాయి కార్యక్రమాలు ఉన్న రోజు మాత్రమే హాజరై మిగితారోజుల్లో రైతులకు అందుబాటులో ఉండట్లేదన్నారు. ఇప్పటికైనా అధికారి సమయానికి వచ్చి తమకు సేవలందించాలని వారు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



భిక్కనూరు: గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ సచివాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇన్‌చార్జి ఎంపీడీవోను శాలువాలతో సత్కరించి అభినందించారు. సచివాలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మి సిబ్బంది ఉన్నారు.

జీపీ పరిధిలో మొక్కలు నాటాలి



గాంధారి(ఎల్లారెడ్డి) : ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటాలని ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. అనంతరం నేరల్ గ్రామాన్ని సందర్శించి ప్లాంటేషన్‌ను పరిశీలించారు.

పాల ఉత్పత్తులతో లాభాలు


పాల ఉత్పత్తుల తయారీని పరిశీలిస్తున్న అధికారులు

కామారెడ్డి అర్బన్ : పాడి రైతులు అధిక లాభాలను పొందడానికి పాలను నేరుగా అమ్మకుండా సులువుగా పాల ఉత్పత్తులను తయారు చేయాలని తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్, ఆస్ట్రేలియన్ అలుమ్ని గ్రాంట్ గ్రహీత డాక్టర్ కొండల్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాలలో బుధవారం పాడి రైతులకు ఆస్ట్రేలియన్ అలుమ్ని గ్రాంట్, పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో పాడిరైతుల శిక్షణ కార్యక్రమం నిర్వహించగా కొండల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాలతో దూద్ పేడ, డేట్స్ కలాకండ్, పన్నీరు, బాసుంది తదితర ఉప ఉత్పత్తులను తయారు చేసి అధిక లాభాలను పొందాలని సూచించారు. డెయిరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శరత్‌చంద్ర, ప్రొఫెసర్ శశికుమార్‌లు పాల ఉత్పతుల తయారీపై వివరించారు. పాల ఉత్పతుల తయారీపై విశ్వవిద్యాలయం అధ్యాపకులు స్వర్ణలత, సాహిత్యరాణి, శరత్, శైలజ, స్వాతి, రవీందర్‌రెడ్డిలు శిక్షణ ఇచ్చారు.

తహసీల్దార్లకు సన్మానం



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సవాయిసింగ్‌ను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొన్నటి వరకు ఇక్కడ తహసీల్దార్ పనిచేసి బదిలి అయిన క్రాంతి కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరి రాములు, సవాయిసింగ్, నాగ బూషణంగౌడ్ తదితరులున్నారు.

రికార్డు స్థాయిలో రైతులకు రుణమాఫీ


మాట్లాడుతున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

ఎల్లారెడ్డి : రికార్డు స్థాయిలో రైతుల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో రూ. లక్ష వరకు రెండవ విడతలో లక్షన్నర వరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఆగష్టు 15వ తేదీలోగా రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రూ. 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. రానున్న రోజులలో సీఎం ఆరు గ్యారెంటీలను అమలు చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఫీజ్, పరంధాములు, తదితరులున్నారు.

పారిశుధ్య పనులకు శ్రీకారం



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో జీపీలో బుధవారం సంపూర్ణ పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టారు. జీపీ పరిధిలోని పంట కాలువలపై ఉన్న మట్టి, చెత్తా చెదారాన్ని జేసీబీ సాయంతో ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మతిన్, కారోబార్ అంబయ్య తదితరులు ఉన్నారు.

సేవతోనే గుర్తింపు

దోమకొండ : సేవతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తీగల తిరుమల గౌడ్, మాజీ ఎంపీపీ కానుగంటి శారద, మండల పరిషత్ సూపరింటెండెంట్ మనోహర్, ఎంపీవో ప్రవీణ్ కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రజని, ఐకేపీ ఏపీఎం రాజు, బదిలీపై వెళ్లిన ఎంపీవో తిరుపతి రెడ్డి, సూపరింటెండెంట్ యుగేంధర్, ఏఈ బాలకృష్ణ తదితరులున్నారు.

సమీకృత భవనంలోకి తహసీల్ సేవలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో సమీకృత భవనంలోకి తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం మార్చారు. బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్ ప్రారంభించారు. మండల ప్రజలు తహసీల్ సేవలను సమీకృత భవనంలో వినియోగించుకోవాలన్నారు. ఇంతకాలం నస్రుల్లాబాద్ సొసైటీ భవనంలో అద్దె చెల్లిస్తూ ఇరుకు గదుల్లో ఉన్న కార్యాలయం సొంత భవనంలోకి మార్చామన్నారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గిర్దావార్ అంజు, తహసీల్దార్ సిబ్బంది ఉన్నారు.



ఫిజియోథెరపీ క్యాంప్



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి పట్టణంలోని భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ అరుణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది వెంకటేశం, శివకుమార్ తదితరులున్నారు.

సమాచారం..

నేడు రక్తదాన శిబిరం

ఎల్లారెడ్డి : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

3న బాన్సువాడలో జాబ్‌మేళా

బాన్సువాడ : ఈనెల 3న బాన్సువాడ బాలికల జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి సలాం తెలిపారు. జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సహకారంతో ఇంటర్ విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు అన్నారు. 2023–24లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు టెక్‌బీ ప్రొగ్రాం డీపీవో (డిజిటల్ ప్రాసెస్)కు అర్హులన్నారు. పూర్తి వివరాల కోసం 8074065803, 9701665424లో సంప్రదించాలన్నారు.

'డబుల్' బిల్లులు చెల్లించాలి



బాన్సువాడ : డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ నాయకులు తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షులు సాయికిరణ్ మాట్లాడుతూ వెంటనే బిల్లులు చెల్లించకుంటే హౌసింగ్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యోగి, బీరుగొండ, బస్వరాజ్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

ప్రిన్సిపల్, సిబ్బందికి సన్మానం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ జయప్రకాష్‌ను కళాశాల సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌కు బదిలీకాగా, జయప్రకాష్ కామారెడ్డి డిగ్రీ కళాశాలకు బదిలీ కావడంతో వారిని కళాశాల సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, నాగనిక, వసంతలక్ష్మి, సిద్దురాజ్ తదితరులున్నారు.

క్లుప్తంగా

ఉద్యోగికి పదవీ విరమణ సహజమే..



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పదని జిల్లా పరిషత్ సీఈవో చందర్‌నాయక్ పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద రైతువేదికలో బుధవారం నిర్వహించిన ఎంపీడీవో పర్బన్న పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరై ఆయన మాట్లాడారు. ఉద్యోగంలో చేరినరోజే రిటైర్మెంట్ తేది ఖరారవుతుందన్నారు.ఎంపీడీవో పర్బన్న దంపతులను సన్మానించారు. ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి ఎంపీవోలు ప్రభాకరచారి, ప్రకాశ్, ఎంఈవో ఏ.వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు రాజ్‌దాస్, వినీత తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శులకు సత్కారం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాల నుండి ఇతర మండలాలకు బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకట్రాంరెడ్డితోపాటు కార్యాదర్శులు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు బదిలీపై ఇతర మండలాలకు వెళ్లినవారిని సత్కరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్, నాగిరెడ్డిపేట ఎంపీడీవో పర్బన్న, ఎంపీవో ప్రభాకర చారి, మాజీ జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు రాజ్‌దాస్, వినీత తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా సోయా పంట



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాల్లో వేసిన సోయా పంట ఆశాజనకంగా ఉంది. తక్కువ ఖర్చులతో ఎక్కువ లాభాలు పొందవచ్చని కొంతమంది రైతులు సోయా పంటపై ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు తాడ్వాయి మండలంలో సుమారు 3,325 ఎకరాల్లో పంటను సాగుచేస్తున్నారు. ఎకరానికి 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవో నియామకం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రభాకరచారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎంపీడీవో పర్బన్న బుధవారం పదవి విరమణ పొందారు. ఈ మేరకు ప్రస్తుతం నాగిరెడ్డిపేట ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకరచారికి ఇంచార్జీ ఎంపీడీవో బాధ్యతలను అప్పగించారు.

బస్తీ దవాఖానా నిర్మాణానికి భూమి పూజ



రామారెడ్డి : రామారెడ్డి మండలం రెడ్డిపేటలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన బస్తీ దవాఖానా నిర్మాణ పనులను బుధవారం మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యదర్శి నరేశ్ ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ గర్గుల్ రాజా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జిల్లా బాలయ్య, రాజనర్సు, మజీద్, లింగం తదితరులు పాల్గొన్నారు

డెయిరీ యూనిట్ పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన మండల సమాఖ్య గ్రామ సంఘ సభ్యురాలు పద్మకు మాజూరు చేసిన డెయిరీ యూనిట్‌ను బుధవారం డీఆర్‌డీవో చందర్‌నాయక్ పరిశీలించారు. మండల సమాఖ్య నుంచి రైతులు, పశుపోషకులకు డెయిరీ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాడానికి సబ్సిడీ రుణాలు ఇస్తున్నామన్నారు. ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు శ్రావణ్ తదితరులున్నారు.

సంక్షిప్తం

కుటుంబానికి ఆర్థికసాయం..

భిక్కనూరు : మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన యూత్ ఫర్ యూనిట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బుధవారం ఆర్థికసాయం అందజేశారు. గ్రామానికి చెందిన యూసుఫ్ స్థానిక పాఠశాలలో స్లీపర్ గా పనిచేస్తున్నారు. తినడానికి తిండిలేక ఇబ్బందులు పడుతుండగా ఆయన కూతురికి వివాహం కుదిరింది. వివాహం చేసేందుకు చేతిలో డబ్బులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న యూత్ ఫర్ యూనిట్ సభ్యులు తమ వంతుగా రూ. 9వేల ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. వారిని గ్రామస్తులు అభినందించారు.

పేద విద్యార్థినికి..

పిట్లం(జుక్కల్) : మండలంలోని చిల్లర్గిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో 9.8 గ్రేడ్ సాధించి బాసర ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థిని గంగామణి పైచదువుల కోసం రూ. 10 వేల ఆర్థిక సహాయంను అందచేశారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణు గోపాల్ తదితరులున్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : బీర్కూర్ మండలం కిష్టాపూర్‌కు చెందిన రామకోటి మామ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థికసాయం చేశారు.

రెండోవిడత రుణమాఫీపై హర్షం

రాజంపేట : ప్రభుత్వం రెండో విడత రుణ మాఫీ చేయడంపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి రాజంపేట గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, వైస్ ప్రెసిడెంట్ మ్యాకల నర్సింలు, కిసాన్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలతో పాటు రానున్న రోజుల్లో కాంగ్రెస్ మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.

108లో మహిళ ప్రసవం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన చాకలి భవాని బుధవారం వేకువజామున 108అంబులెన్స్‌లో మగబిడ్డను ప్రసవించింది. భవానికి పురిటినొప్పులు రావడంతో ఆమె భర్త ప్రశాంత్ 108కు ఫోన్‌చేయగా లింగంపేట నుండి 108అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకొని ఆమెను ఎల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆమెను బాన్సువాడకు తరలిస్తుండగా పురిటినొప్పులు ఎక్కువకాగా 108లోనే ప్రసవం చేశారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది ఈఎంటీ సత్యం, పైలట్ అబ్దుల్ మోహిన్‌కు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

చక్కగా చదివి ఉన్నతస్థితికి చేరాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినులు చక్కగా చదువుకొని ఉన్నతస్థితికి చేరుకోవాలని, దీంతోపాటు కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరును తీసుకురావాలని ఇన్‌చార్జి డీఆర్‌డీవో చందర్‌నాయక్ సూచించారు. నాగిరెడ్డి పేట కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినులకు బుధవారం ఆయన రెండోవిడతగా యూనిఫాంలను అందజేశారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఏ.వెంకటేశం, కస్తూర్బా పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఐకేపీ ఏపీఎం జగదీశ్. సీసీలు నారాయణ, దత్తు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

లక్ష్యంతో ముందుకు సాగాలి



దోమకొండ : ప్రతిఒక్కరూ లక్ష్యంతో ముందుకు సాగాలని, ఆ లక్ష్యం వ్యక్తిగతంగాను సామాజికంగానూ మేలు చేసేదిగా ఉండాలని మోటివేషనల్ స్పీకర్ ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ రమేశ్ చైతన్య అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్, పదో తరగతి 9వ తరగతి విద్యార్థినులకు మోటివేషన్ సెషన్ నిర్వహించి మాట్లాడారు. 'లక్ష్యాలు మరి సవాళ్లు' అనే అంశంపై ప్రసంగించారు. వైస్ ప్రిన్సిపల్ స్వర్ణలత, టీచర్లు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట ఎస్సై బదిలీ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట ఎస్సై రాజు మంగళవారం మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. గతఏడాది జూలై 31న నాగిరెడ్డిపేట ఎస్సైగా రాజు బాధ్యతలు చేపట్టారు. ఏడాది కాలం నాగిరెడ్డిపేట ఎస్సైగా ఆయన విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం నాగిరెడ్డిపేట ఏఎస్సై లచ్చిరాం ఇంచార్జీ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఎస్సై రాజును సీఐ రవీందర్ నాయక్ ఘనంగా సత్కరించారు. ఇన్‌చార్జీ ఎస్సై లచ్చిరాం, కానిస్టేబుళ్లు దక్షిణామూర్తి, వినోద్, శ్రీనివాస్, సురేష్‌గౌడ్ తదితరులున్నారు.

సిబ్బందిని నియమించాలి



బీబీపేట: మండలానికి ప్రభుత్వం నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసినప్పటికీ సిబ్బందిని కేటాయించడం లేదని వెంటనే సిబ్బందిని కేటాయించాలని కోరుతూ ఇంటర్ విద్యార్థులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కళాశాల ప్రారంభమై ఏడాది గడుస్తున్నప్పటికీ సిబ్బందిని నియమించకుండా దోమకొండ కళాశాలకు తరగతులకు వెళ్లాలని సూచించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టీసీలు ఇచ్చినట్లయితే మరో కళాశాలలో అడ్మిషన్ పొందుతామని వారు తెలిపారు.

కరెంట్ కోతలతో ఆగిన రిజిస్ట్రేషన్లు



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో మంగళవారం అప్రకటిత కరెంట్ కోతలతో భూ రిజిస్ట్రేషన్ల రైతులు పడరాని పాట్లు పడ్డారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కరెంట్ గంటల తరబడి కరెంట్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులు, మహిళలు తహసీల్ కార్యాలయంలో పడిగాపులు కాశారు. తహసీల్ కార్యాలయంలో కరెంట్ తప్ప ఇన్వర్టర్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్లకు ఆటంకం ఏర్పడింది.

గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని డీపీఎం వకుల సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య సమావేశంలో మాట్లాడారు. స్త్రీనిధి రుణాలు, బ్యాంక్ లింకేజీ రుణాలు, ఎజెండా అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, డీఎంజీ రాంచంద్రా గౌడ్, డీపీఎంలు రవీందర్ రావు, రమేష్ బాబు తదితరులున్నారు.

వరి నాట్లపై అవగాహన



మాచారెడ్డి : మండలంలోని లచ్చాపేట ఉన్నత పాఠశాల విద్యార్థినులు మంగళవారం సాంఘిక శాస్త్రంలో భాగంగా గ్రామ శివారులోని పొలాల్లో వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పనులపై అవగాహన పెంచడానికే క్షేత్ర పరిశీలన చేయించి వరిని నాటు వేసే విధానంపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు శ్రీనివాస్, నాయుడు, రాజేశ్వరి, లింగారెడ్డి, నర్సింలు ఉన్నారు.





భిక్కనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాట్లాడుతున్న నోడల్ అధికారి శ్రీనాథ్, లింగంపేటలో..



చిన్నరాంపూర్ పాఠశాలలో మొక్కలు నాటుతూ..

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



బేగంపూర్‌లో..



ఎల్లారెడ్డి జెడ్పీ బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో రాజు

ఎల్లారెడ్డి : విద్యార్థులకు సక్రమంగా, అర్థమయ్యేలా బోధించాలని డీఈవో రాజు అన్నారు. మంగళవారం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు బోధన పరికరాలతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం తదితరులున్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించాలని మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు షౌకత్‌అలీ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు కాంప్లెక్స్‌ల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఎన్‌ఏఎస్(నాస్)–2024 సంబంధించి 3, 6, 9 తరగతులకు నవంబర్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, ఆర్పీలు రాములు, దామోదర్, రాములు తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్ : మండలంలోని చిన్న రాంపూర్‌లో మంగళవారం బాన్సువాడ మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో రమేశ్ రాథోడ్ పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థికి శ్రద్ధతో పాఠాలు బోధించాలన్నారు. నర్సరీని పరిశీలించారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణ రెడ్డిలతో కలిసి వనమహోత్సవంలో మాట్లాడారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : నాణ్యమైన విద్యను అందించాలని నూతన ఎంపీవో లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం బేగంపూర్ తండా పాఠశాల సందర్శించి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని శానిటేషన్ పనులను పరిశీలించి, కాస్లాబాద్ గ్రామంలోని నర్సరీని పరిశీలించి పరిసరా ప్రాంతంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్యదర్శి ఇందల్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు : ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందించాలని మండల నోడల్ అధికారి శ్రీనాథ్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జాతీయస్థాయిలో ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించే నేషనల్ అసెస్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్లు సురేందర్, గోపికృష్ణ, బీనాదేవి, జయరాం సంధ్య, బాలికల ఉన్నతపాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రేఖ పాల్గొన్నారు.

రైతువేదికల్లో సంబురాలు





తిమ్మానగర్ రైతు వేదికలో రుణమాఫీ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రైతులు, బీబీపేటలో..

రైతులకు రెండోవిడతలో భాగంగా సీఎం హైదరాబాద్‌లో మంగళవారం రుణమాఫీ చేసిన కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఆయా రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ సందర్భంగా రైతులు కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



గోపాల్‌పేటలో..



పాలాభిషేకం చేస్తున్న నస్రుల్లాబాద్‌లో ఎమ్మెల్యే పోచారం వర్గీయులు..



నస్రుల్లాబాద్‌లో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు..



పెద్దకొడప్‌గల్‌లో..

'లయన్స్' ఆధ్వర్యంలో అన్నదానం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో ని పెద్దమ్మ ఆలయం వద్ద మంగళవారం ల యన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కట్టమనేని బాబు రావు జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, విండో చైర్మన్ కమలాకర్ రావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కామారెడ్డి పట్టణంలో..

కామారెడ్డి అర్బన్ : లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు 57వ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వేస్టేషన్, పాత, కొత్త బస్టాండ్‌లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఘట్టమనేని బాబు రావు రూ.12 లక్షల వ్యయంతో తెలంగాణలో అన్ని ముఖ్య పట్టణాల్లో మంగళవారం అన్నదానం చేసినట్లు క్లబ్ కామారెడ్డి అధ్యక్షుడు కేశ్యాంగోపాల్‌రావు తెలిపారు. లయన్స్ ప్రతినిధులు వీటీ రాజ్‌కుమార్, పాత ధర్మరాజు తదితరులున్నారు.

టీచర్లు సమయపాలన పాటించాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం హైస్కూల్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరుకాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బెజుగంచెరువుతండా జీపీ కార్యాలయంతోపాటు జప్తిజాన్కంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి పలు రికార్డులను ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సంతోష్, శంకర్, అనిత ఉన్నారు.

'మానవసేవే మాధవ సేవ'

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మానవసేవయే మాధవ సేవ అని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. మంగళవారం మండలంలోని అడివిలింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి డీఈవో హాజరయ్యారు. పాఠశాలలో కానుగంటి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు హరి, నాగేష్ ఉత్తమ విద్యార్థులకు డీఈవో చేతుల మీదుగా సైకిళ్లను బహూకరించడంతో పాటు ప్రతి విద్యార్థికి షూస్, స్కూల్ బ్యాగులు, ఐడీ కార్డులను అందించారు.

ఆధ్యాత్మికం

కల్కి ఆలయంలో శాకంబరి పూజలు

కామారెడ్డి అర్బన్ : శ్రీకల్కి భగవాన్ ఆలయంలో భక్తులు మంగళవారం శాకంబరి అలంకరణ, విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు ఎం సరళ, శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ప్రతినిధులు ఎర్రం చంద్రశేఖర్, కాంతం, విజయ్, కాశెట్టి అంజనేయులు, సిద్ధంశెట్టి సంతోష్, దిగంబర్, పావని తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్‌లో శీత్లా పండుగ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాలో మంగళవారం శీత్లా పండుగను జరుపుకున్నారు. ఆషాఢమాసంలోని మంగళవారంను పురస్కరించుకుని అమ్మవారికి గిరిజన మహిళలు నైవేద్యాలను సమర్పించారు.

తహసీల్దార్‌గా సవాయిసింగ్



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండల తహసీల్దార్‌గా సవాయి సింగ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అదిలాబాద్ జిల్లా బేలా మండల తహసీల్దార్‌గా పనిచేసిన సవాయిసింగ్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ క్రాంతికుమార్ బిచ్కుందకు బదిలీ అయ్యారు.

ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ జెడ్పీహైస్కూల్‌తో పాటు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉ న్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయించాలని కోరుతూ మంగళవారం జుక్కల్ తహసీల్దార్ హిమబిందుకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ అజయ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ ఫిర్దోస్, జాబిర్, అక్షయ్, అనిల్ తదితరులు ఉన్నారు.

ముందస్తుగా జీపీ సిబ్బంది అరెస్ట్



బీబీపేటలో పోలీసుల అదుపులో ఉన్న జీపీ సిబ్బంది

బీబీపేట : జీపీ సిబ్బంది కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత హక్కుల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి మంగళవారం వెళ్లాల్సిన జీపీ సిబ్బందిని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సభకు వెళ్లకుండా ఉదయమే వారిని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆమ అరెస్టులతో హక్కుల సాధనను ఎవరు ఆపలేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కారోబర్ సిద్ధరాములు, షంషోద్దీన్, రాజయ్య, ప్రభాకర్, ఆశవర్కర్లు అరుణ, బాలమని తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులను మంగళవారం వేకువజామున స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బైండ్ల నర్సింలు, జక్కుల సాయిలు, బేకరి దేవయ్య తదితరులున్నారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ కారిృకులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో చేపట్టే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమ నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. అరెస్టు అయిన వారిలో గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌నర్సు, వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

భగవద్గీత గ్రంథాల పంపిణీ



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ముంబోజిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లో పలువురికి మంగళవారం గిరిజన యువకుడు నరేశ్ భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. యువతలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండడానికి తనవంతుగా భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. 50 మందికి భగవద్గీత పుస్తకాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



బీబీపేట : మండల కేంద్రంలోని టీఎస్ఎన్ఆర్ ప్రభుత బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో చదివిన 2003–04 పదోతరగతి పూర్వ విద్యార్థులు పాలిటెక్నిక్, రెసిడెన్షియల్ పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎమ్మెల్యేకు సన్మానం



కామారెడ్డి అర్బన్ : మాదిర రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు మంగళవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును హైదరాబాద్‌లో సన్మానించారు. మాదిగ రిజర్వేషన్ల విషయంలో జాప్యం, జరుగుతున్న అన్యాయంపై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.బాగయ్య, జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ



భిక్కనూరు : మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు ఆమెకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కవిత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తానన్నారు. ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీంరెడ్డి కాచాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగరావు, రాజా గౌడ్, రవీందర్ తదితరులున్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వోకు..



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్‌వోగా బాధ్యతలను నిర్వర్తించిన సమయంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శోభారాణి ఎల్లారెడ్డి నుంచి బదిలీపై వెళ్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వోకు సిబ్బంది మంగళవారం శాలువా, పూల మాలతో సన్మానించారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా రాజ్ కిరణ్ రెడ్డి



భిక్కనూరు : మండలంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా రాజ్‌కిరణ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ దోమకొండ మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న రాజ్‌కిరణ్ రెడ్డికి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన స్వీకరించారు.

బోనమెత్తిన గ్రామాలు



నస్రుల్లాబాద్‌లో బోనాలు తీస్తున్న మహిళలు



దోమకొండ మండలం ముత్యంపేటలో..



బీర్కూర్‌లో బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పోచారం

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో పెద్ద పోశమ్మ, మైసమ్మ, మైలారం గ్రామంలో కొచ్చెరి మైసమ్మకు మంగళవారం వెంకటసాయి పాఠశాల విద్యార్థులు బోనాలు సమర్పించారు. పాఠశాల హెచ్‌ఎం శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు జరుపుకుంటున్న బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాన్సువాడ : మండల కేంద్రంలో మంగళవారం గ్రామస్తులు నిర్వహించిన బోనాల పండుగలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. గ్రామంలో ప్రధాన కూడలి వద్ద బోనం ఎత్తుకుని గ్రామ దేవతలకు సమర్పించారు. ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగలోనూ వారు పాల్గొన్నారు. బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని ముత్యంపేట గ్రామంలో రేణుకా దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లమ్మకు బోనాలను తీశారు. గౌడ సంఘానికి చెందిన కుల సభ్యుల ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి ఆషాఢ మాసం బోనాలు తీసి మహిళలు తమ మొక్కులను తీర్చుకున్నారు. రేణుక ఎల్లమ్మ ఆలయకమిటీ ప్రతినిధులు బాలరాజాగౌడ్, భూమాగౌడ్, సిద్ధాగౌడ్, కుమార్‌గౌడ్, మురళీగౌడ్, మారుతి గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులున్నారు.

సంక్షిప్తం

'ఉపాధి'ని మున్సిపాలిటీల్లో అమలు చేయాలి



బాన్సువాడ : ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు దుబాస్ రాములు రాములు ధర్నా చేశారు. మంగళవారం కార్మికులతో కలిసి బాన్సువాడ ఆర్డీవో రమేశ్ రాథోడ్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు డి శంకర్, వ్యవసాయ కార్మికులు ఎల్లయ్య, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'చెరువు నీటిని తరలిస్తే ఉద్యమం తప్పదు'

కామారెడ్డి అర్బన్ : అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు నుంచి కామారెడ్డి పట్టణం తాగునీటి అవసరాలకు నీరు తరలింపు ప్రయత్నాలను పాలకవర్గం విరమించకుంటే మరో రైతు ఉద్యమం తప్పదని టీక్రియాల్‌కు చెందిన కామారెడ్డి 13వ వార్డు కౌన్సిలర్ జే.శంకర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువుపై ఆధారపడి ఏడు గ్రామాల ప్రజలు వ్యవసాయం చేస్తున్నారని, కామారెడ్డి పట్టణానికి నీరు తరలిస్తే రైతు ఉద్యమం తప్పదని శంకర్‌రావు అన్నారు.

రోడ్లపై చెత్తవేస్తే జరిమానా విధిస్తాం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని రోడ్లపై, వీధుల్లో చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని దుకాణ సముదాయాలు సందర్శించి చెత్త వేయద్దని సూచించారు. చెత్తతో దుర్వాసన వచ్చి ప్రజలకు వ్యాధులు వస్తున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై చెత్తవేస్తే జరిమానాలు వేస్తామన్నారు. ఎంపీవో మలహరి, కార్యదర్శి శ్రవణ్‌కుమార్, జీపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రంథపాలకుడిగా శ్రీనివాస్

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ శాఖ గ్రంథ పాలకుడిగా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సదాశివనగర్ గ్రంథపాలకుడిగా బాధ్యతలు చేపట్టిన రాములు రామారెడ్డి మండలానికి, గాంధారి మండల శాఖ గ్రంథ పాలకుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్‌కు సదాశివనగర్ ఇంచార్జీ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి చేయూతనివ్వండి



భిక్కనూరు : మండల పరిషత్ పంచాయతీ అధికారిగా బా ధ్యతలు స్వీకరించిన రాజుకిరణ్ రెడ్డిని మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు మంగళవారం సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి చేయూతను అందించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఓడ్డె శశి, సలహాదారులు వినోద్‌గౌడ్, నాగార్జి నర్సరెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.